www.aksharadarbar.com
గురువారం 02, మే 2024
అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక వరంగల్ | సంచిక :76 | సంపుటి :02 | పేజీలు : 04 | వెల : 05

మోడీ ముందుచూపుతో దేశం అభివృద్ధి

- అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి కృషి చేస్తా
- ఎన్నికల ప్రచారంలో బీజేపీ అభ్యర్థి అరూరి

02

మలుపులు తిరుగుతున్న

మార్ఫింగ్ వీడియో కేసు

నలుగురిని అరెస్టు చేసిన హైదరాబాద్ పోలీసులు

03

బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు

హైకోర్టు నోటీసులు

బీఆర్ఎస్ ఇద్దరు ఎమ్మెల్యేకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. ఎన్నికల అఫిడవిట్‌లో తప్పుడు సమాచారం పొందుపర్చారని మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డిపై కాంగ్రెస్ నేత వజ్రేశ్, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిపై కొమ్మూరి ప్రతాప్ రెడ్డి వేసిన పిటిషన్‌పై హైకోర్టు నోటీసులు జారీ చేసింది.

– అక్షర దర్బార్, హైదరాబాద్

- వెసులుబాటును ఆసరా చేసుకొని యథా స్థానాల్లో విధులు
- ప్రతి జిల్లాలో పలువురు ఉద్యోగులది ఇదే పరిస్థితి
- కొన్ని జిల్లాల్లో కలెక్టర్ అనుమతి లేకుండానే డిప్యూటేషన్ల కొనసాగింపు
- జిల్లా కేంద్రాల్లో తూతూ మంత్రంగా డ్యూటీలకు హాజరు
- ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేసేందుకు నిరాసక్తత
- అన్నీ తామై సహకరిస్తున్న ఉన్నతాధికారులు
- క్షేత్ర స్థాయిలో కొరవడుతున్న ప్రభుత్వ కార్యక్రమాలు
- వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగుల రూటే సప‘రేటు’

బేఖాతర్..!

డిప్యూటేషన్ల రద్దుకు ప్రభుత్వం ఉత్తర్వులు

వైద్యారోగ్యశాఖ ఉద్యోగుల రూటే సప‘రేటు’గా కనిపిస్తోంది. ఈ ఏడాది ఫిబ్రవరిలో వైద్య ఆరోగ్య శాఖలో డిప్యూటేషన్లు రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీచేసింది. ఉత్తర్వులను బేఖాతర్ చేస్తూ పలు జిల్లాలో పదుల సంఖ్యలో సిబ్బంది తమ డిప్యూటేషన్లను దర్జాగా కొనసాగిస్తున్నారు. జిల్లా కేంద్రంలోనూ సక్రమంగా విధులు నిర్వహిస్తున్నా అంటే అదీ లేదు. ఈ ఉద్యోగులకు కొంత మంది ఉన్నతాధికారులు పూర్తిగా సహకారం అందించినట్లు స్పష్టమవుతోంది. పైగా కలెక్టర్ అనుమతి లేకుండానే ఈ ఉద్యోగులు యథావిధిగా కొనసాగుతున్నారంటే ఆశ్చర్యం కలగకమానదు. మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్ మెంట్ లోని కొంత మంది ఉద్యోగుల తీరుతో గ్రామాల్లో జాతీయ, రాష్ట్ర స్థాయి ఆరోగ్య కార్యక్రమాలు అంతంత మాత్రమే జరుగుతున్నాయి. అనవసరంగా డిప్యూటేషన్ పై పనిచేస్తున్నవారిని వారి వారి స్థానాలకు పంపించాలని ఆ శాఖ ఉద్యోగులే కోరుకుంటున్నారు. అనవసర డిప్యూటేషన్ల పై ‘అక్షర దర్బార్’ ప్రత్యేక కథనం.

02

- అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి

కవితకు మళ్లీ నిరాశే..!!

ఢిల్లీ లిక్కర్ స్కామ్ సీబీఐ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత బెయిల్ పిటిషన్‌పై తీర్పు వాయిదా పడింది. ఈ నెల 6కు స్పెషల్ కోర్టు జడ్జి కావేరి బవేజా వాయిదా వేశారు. అయితే కవిత బెయిల్ పిటిషన్‌పై ఏప్రిల్ 22న కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా.. రౌస్ అవెన్యూ కోర్టు గురువారానికి తీర్పును రిజర్వ్ చేసిన విషయం తెలిసిందే. తాజాగా 6వ తేదీకి వాయిదా వేసింది. ఇక, ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఈడీ మార్చి 15న కవితను అదుపులోకి తీసుకుంది. — అక్షర దర్బార్, ఢిల్లీ

ఎన్నికల ప్రచారానికి అగ్ర నేతలు

02

- 5, 9న కాంగ్రెస్ సభల్లో పాల్గొననున్న రాహుల్ గాంధీ
- 6, 7న ప్రచార సభలకు హాజరుకానున్న ప్రియాంక గాంధీ
- మడికొండ వద్ద 8న మోడీ సభ నిర్వహణకు సన్నాహాలు
- రేపు రామగుండంలో కేసీఆర్ రోడ్ షో

పార్లమెంటు సార్వత్రిక ఎన్నికల పోలింగ్ సమీపిస్తుండడంతో రాష్ట్రంలో ప్రధాన రాజకీయ పార్టీలు తమ ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. ఈ నేపథ్యంలో ఆయా పార్టీ అగ్ర నేతలు, స్టార్ క్యాంపెయినర్లు రంగంలోకి దిగుతున్నారు. తాజాగా కాంగ్రెస్, బీజేపీ అగ్రనేతల తెలంగాణ పర్యటన ఖరారైంది. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఈనెల 5న తెలంగాణకు రానున్నారు. అలాగే ప్రియాంక గాంధీ కూడా రెండు రోజుల పర్యటన కోసం ఈనెల 6న తెలంగాణకు రానున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కూడా తెలంగాణకు రెండుసార్లు రానున్నారు. శుక్రవారం రాత్రి 8 గంటల తర్వాత రామగుండంలో జరిగే రోడ్ షోలో కేసీఆర్ పాల్గొంటారు.

_ అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి

అక్షర దర్బార్ voice of the people తెలుగు దినపత్రిక

బేఖాతర్..!

అక్షర దర్బర్, వరంగల్ ప్రతినిధి :

- డిప్యూటేషన్ల రద్దుకు ప్రభుత్వం ఉత్తర్వులు
- వెసులుబాటును ఆసరా చేసుకొని యథా స్థానాల్లో విధులు
- ప్రతి జిల్లాలో పలువురు ఉద్యోగులది ఇదే పరిస్థితి
- కొన్ని జిల్లాల్లో కలెక్టర్ అనుమతి లేకుండానే డిప్యూటేషన్ల కొనసాగింపు
- జిల్లా కేంద్రాల్లో తూతూ మంత్రంగా డ్యూటీలకు హాజరు
- ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేసేందుకు నిరాసక్తత
- అన్నీ తామై సహకరిస్తున్న ఉన్నతాధికారులు
- క్షేత్ర స్థాయిలో కొరవడుతున్న ప్రభుత్వ కార్యక్రమాలు
- వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగుల రూటే సప'రేటు'

వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగుల రూటే సప'రేటు'గా కనిపిస్తోంది. ఈ ఏడాది ఫిబ్రవరిలో వైద్య ఆరోగ్య శాఖలో డిప్యూటేషన్లు రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీచేసింది. ఉత్తర్వులను బేఖాతర్ చేస్తూ పలు జిల్లాలో పదుల సంఖ్యలో సిబ్బంది తమ డిప్యూటేషన్లను దర్జాగా కొనసాగిస్తున్నారు. జిల్లా కేంద్రంలోను సక్రమంగా విధులు నిర్వహిస్తున్నా అంటే అదీ లేదు. ఈ ఉద్యోగులకు కొంత మంది ఉన్నతాధికారులు పూర్తిగా సహకారం అందించినట్లు స్పష్టమవుతోంది. పైగా కలెక్టర్ అనుమతి లేకుండానే ఈ ఉద్యోగులు యధావిధిగా కొనసాగుతున్నారంటే ఆశ్చర్యం కలగకమానదు. మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్ మెంట్ లోని కొంత మంది ఉద్యోగుల తీరుతో గ్రామాల్లో జాతీయ, రాష్ట్ర స్థాయి ఆరోగ్య కార్యక్రమాలు అంతంత మాత్రమే జరుగుతున్నాయి. అనవసరంగా డిప్యూటేషన్ పై పనిచేస్తున్నవారిని వారి వారి స్థానాలకు పంపించాలని ఆ శాఖ ఉద్యోగులే కోరుకుంటున్నారు. అనవసర డిప్యూటేషన్ల పై 'అక్షర దర్బార్' ప్రత్యేక కథనం

ఈ ఏడాది ఫిబ్రవరి 7న వైద్య ఆరోగ్యశాఖలో డిప్యూటేషన్లు రద్దు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆ ఉత్తర్వులు బేఖాతర్ అయ్యాయి. అయితే ఆ ఉత్తర్వులో ఎసెన్షియల్ అనుకుంటే కలెక్టర్ అనుమతితో ఆ ఉద్యోగిని కొనసాగించే వెసులుబాటు కల్పించారు. దీన్ని ఆసరగా చేసుకొని కొంత మంది ఉద్యోగులు చక్రం తిప్పారు. తమ సర్వీసు అవసరం ఉందని ఉన్నతాధికారుల వద్ద ఒత్తిడి తీసుకువచ్చి యధా స్థానాల్లో కొనసాగుతున్నారు. జిల్లా కార్యాలయంలోనూ సక్రమంగా విధులు నిర్వహిస్తున్నారా అంటే అదీ లేదు. తూతూ మంత్రంగా అలా వచ్చి ఇలా వెళ్లిపోతున్నారు. ఈ డ్యూటీకి డిప్యూటేషన్ అవసరమా అని సొంత శాఖ వారే ప్రశ్నిస్తున్నారు. హనుమకొండ జిల్లాలో కలెక్టర్ అనుమతితో కొంత మంది డిప్యూటేషన్ పై పనిచేస్తుండగా, మరికొందరు కలెక్టర్ అనుమతి లేకుండానే పనిచేస్తున్నారని సమాచారం. వరంగల్ జిల్లాలో ఎవరికి కలెక్టర్ అనుమతి ఇవ్వలేదని తెలిసింది. అయినా ఉద్యోగులు డిప్యూటేషన్ పై కొనసాగడం ఆశ్చర్యానికి గురిచేస్తున్నది. ఒక్కో జిల్లాలో ఒక్కో విధంగా డిప్యూటేషన్లు కొనసాగుతున్నాయి.

ఇవీ ఉదాహరణలు..

నల్లబెల్లి మండలంలో పనిచేయాల్సిన ఉద్యోగి జిల్లా కార్యాలయంలో తిష్టవేశారు. హెల్త్ సూపర్ వైజర్, ఎక్స్ టెన్షన్ ఆఫీసర్ డిప్యూటేషన్ పై నగరంలో పనిచేస్తున్నారు. పర్వతగిరిలో పనిచేయాల్సిన పబ్లిక్ హెల్త్ నర్సు, ఫిమేల్ హెల్త్ సూపర్ వైజర్ డీఎంహెచ్ వో కార్యాలయంలో పనిచేస్తున్నారు. ధర్మసాగర్ పీహెచ్ సీ పరిధిలో పనిచేస్తున్న కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ డిప్యూటేషన్ పై పనిచేస్తున్నారు. జిల్లా టీబీ నివారణ కేంద్రంలోనూ ఓ ఉద్యోగి ఇలానే పనిచేస్తున్నారు. వరంగల్, హనుమకొండ జిల్లాల్లో 60-70 మంది అనవసరంగా డిప్యూటేషన్ల పై పనిచేస్తున్నారని విశ్వసనీయ సమాచారం. కొంత మంది వారానికి రెండు మూడు రోజులే విధులకు హాజరవుతున్నట్లు తెలిసింది. జిల్లా కార్యాలయంలో పనిలేకున్నా అవసరమని డిప్యూటేషన్లు కొనసాగించడం వెనుక చక్రం తిప్పుతున్నది ఎవరని సిబ్బంది ప్రశ్నించుకుంటున్నారు. ఈ తతంగం అంతా పూర్తి కావడానికి చేతులు బాగానే మారాయని మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్ మెంట్ ఉద్యోగులే బహిరంగంగా చెపుతున్నారు. అన్నీ తామై సహకరిస్తున్న కొంత మంది ఉన్నతాధికారులు లేకపోలేదు.

గ్రామాల్లో కుంటుపడుతున్న కార్యక్రమాలు

మండల, గ్రామీణ ప్రాంతాల్లో వైద్య ఆరోగ్య శాఖ చేపట్టే కార్యక్రమాలు కుంటుపడుతున్నాయి. అక్కడ పనిచేయాల్సిన వారు నగరంలో తిష్టవేయడంతో గ్రామాల్లో పనిచేసే వారే కరువయ్యారు. జాతీయ, రాష్ట్ర స్థాయి నిర్వహించే అనేక వైద్య ఆరోగ్య కార్యక్రమాలు అంతంత మాత్రంగానే జరుగుతున్నాయి. వేసవిలో నిర్వహించాల్సిన అవగాహన సదస్సులు ఆశించిన రీతిలో జరగడం లేదు. ముఖ్యంగా ఎండదెబ్బ కొడితే ఎలాంటి చర్యలు తీసుకోవాలో ఉపాధి హామీ కూలీలకు, గ్రామీణులకు అవగాహన కల్పించాల్సి ఉంది. ప్రాథమిక, ఉప ఆరోగ్య కేంద్రాల్లో వైద్య సేవలు మెరుగ్గా అందేలా చూడాలి

వైభవంగా వేణుగోపాలస్వామి గోదాదేవి కల్యాణం

కల్యాణం జరిపిస్తున్న వేద పండితులు, హాజరైన భక్తులు

అక్షర దర్బార్,రేగొండ : మండల కేంద్రంలోని గడిపల్లి వేణుగోపాలస్వామి ఆలయంలో గురువారం వేణుగోపాల స్వామి – గోదాదేవి కల్యాణ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కల్యాణాన్ని వేద పండితుల మంత్రోచ్చరనల మధ్య ప్రత్యేక పూజలు,అభిషేకాలు, అర్చనలు చేపట్టారు. ప్రత్యేకంగా పూలతో అలంకరించిన కల్యాణ మండపంలో వేణుగోపాల స్వామి గోదాదేవిల విగ్రహాలతో పాటు, శ్రీరాముడు సీతాదేవి విగ్రహాలను తరలించారు. అనంతరం వేణుగోపాలస్వామి గోదాదేవిల కల్యాణాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. సాయంత్రం వేణుగోపాలస్వామి గోదాదేవిల విగ్రహాలను ప్రతిష్టించారు. వేణుగోపాల స్వామి కళ్యాణాన్ని తిలకించడానికి ప్రజలు భారీగా తరలివచ్చారు. ఆలయ పూజారి సముద్రాల సురేష్ ఆచార్యులు, తాండూరి నరేష్ ఆచార్యులు వేణుగోపాలస్వామి గోదాదేవి కళ్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. మండల కేంద్రానికి చెందిన సామల తిరుపతిరెడ్డి కళ్యాణ వేడుకలకు హాజరైన భక్తులందరికీ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఏనుగు లింగారెడ్డి, ధర్మకర్తలు పత్తి బుచ్చిరెడ్డి, కట్ల రాంరెడ్డి, నర్ర సంజీవరెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ సామల పాపిరెడ్డి, గ్రామ పెద్దలు గోగుల చంద్రాకర్ రెడ్డి, గోగుల అశోక్ రెడ్డి, ఎడ్ల శ్రీనివాస్, ఎడ్ల గణేష్, గోగుల తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.

మొక్కులు చెల్లించుకున్న ప్రముఖులు

మండలంలోని వేణుగోపాల స్వామి ఆలయంలో జరిగిన వేణుగోపాల స్వామి గోదాదేవి కళ్యాణ మహోత్సవంలో పలువురు ప్రముఖులు పాల్గొని స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు సాంబారి సాయి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఏడునూతల నిషిధర్ రెడ్డి, ఎన్ఎస్ఆర్ విద్యాసంస్థల చైర్మన్ నాయినేని సంపత్ రావు, పీఏసీఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్జన రావు, కాంగ్రెస్ జిల్లా నాయకులు మోడెం ఉమేష్ గౌడ్, ఎంపీపీ పున్నం లక్ష్మీ రవి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, కల్యాణ వేడుకల్లో పాల్గొన్నారు. కాగా, మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ టౌన్ అధ్యక్షుడు కోలేపాక భిక్షపతి వేణుగోపాల స్వామి ఆలయ అభివృద్ధికి రూ.పదివేలు విరాళం ఆలయ చైర్మన్ ఏనుగు లింగారెడ్డికి అందజేశారు.

మోడీ ముందుచూపుతో దేశం అభివృద్ధి

అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి కృషి చేస్తా

ఎన్నికల ప్రచారంలో బీజేపీ అభ్యర్థి అరూరి

అక్షర దర్బార్, హనుమకొండ: పీఎం నరేంద్ర మోడీ ముందుచూపుతో దేశం అభివృద్ధి పథంలో పయనిస్తుందని వరంగల్ పార్లమెంటు నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్ అన్నారు. ఆయన గురువారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 56, 6, 53 తదితర డివిజన్లలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అరూరి రమేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన అమృత్ పథకం ద్వారా వరంగల్ మహానగరం రూపు రేఖలు మారుతున్నాయని అన్నారు. స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి ప్రధానమంత్రి మోడీ కాజీపేట వద్ద వ్యాగన్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు ఆమోదం తెలిపారని రమేష్ పేర్కొన్నారు. వరంగల్ లోని భద్రకాళి బండ్, వెయ్యి స్తంభాల గుడి అభివృద్ధి పనులు కూడా కేంద్రం నిధులతోనే జరుగుతున్నాయని అన్నారు. గ్రేటర్ వరంగల్ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి, మామునూరు ఎయిర్ పోర్ట్ పునరుద్ధరణకు కృషి చేస్తానని చెప్పారు. గ్రేటర్ వరంగల్ లో ఔటర్ రింగ్ రోడ్డు పనులు పూర్తి చేసి రవాణా వ్యవస్థకు ఇబ్బందులు లేకుండా చేసిన ఘనత ప్రధానమంత్రి మోడీదేనని అన్నారు. కాంగ్రెస్ తో ఎలాంటి అభివృద్ధి జరగదు, కేంద్రంలో కాంగ్రెస్ వచ్చేది లేదు సచ్చేది లేదని అన్నారు. దేశం మొత్తం మోడీ నాయకత్వాన్ని కోరుకుంటుందని చెప్పారు. ఆయన వెంట బీజేపీ హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మతో పాటు ఆ పార్టీ నేతలు పలువురు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా అధికారులు

నిష్పక్షపాతంగా ఎన్నికల విధులు

నిర్వహించాలి

- కేంద్ర సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితేష్ వ్యాస్
- లోక్ సభ ఎన్నికల పోలింగ్ పై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్

అక్షర దర్బార్, వరంగల్: లోక్ సభ ఎన్నికల విధులను ప్రతి ఒక్కరు నిష్పక్షపాతంగా నిర్వహించాలని, పోటీ చేస్తున్న ప్రతి అభ్యర్థిని ఒకే తరహాలో చూడాలని సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమీషనర్ నితేష్ వ్యాస్ అన్నారు. గురువారం న్యూఢిల్లీ నుంచి సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితేష్ వ్యాస్ ఎన్నికల పోలింగ్ నిర్వహణ, సన్నద్ధతపై నిర్వహించిన వీడియో సమావేశంలో హైదరాబాద్ నుంచి తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి పాల్గొనగా, వరంగల్ జిల్లా వీడియో కాన్ఫరెన్స్ సమావేశం మందిరం నుంచి జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి పి. ప్రావీణ్య, సాధారణ పరిశీలకులు బండారి స్వాగత్ రణవీర్ చంద్, సీపీ అంబర్ కిషోర్ ఝా, పోలీస్ పరిశీలకులు నవీన్ సైని, వ్యయ పరిశీలకులు ఏ. దిలీబన్, ధీరజ్ సింఘా, డీఆర్ ఓ శ్రీనివాస్, డీసీపీ అబ్దుల్ బారీ పాల్గొన్నారు. సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమీషనర్ నితేష్ వ్యాస్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల సమయంలో పారదర్శకంగా విధులు నిర్వహించాలని, అందరినీ సమానంగా చూడాలని ఎవరి పట్ల పక్షపాతంతో వ్యవహరించడం చేయవద్దని అన్నారు. ఎన్నికల విధులు భారత ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం పక్కాగా జరగాలని, ఎక్కడా ఏచిన్న పొరపాటు రాకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.

అదనపు బ్యాలెట్ యూనిట్ల ఎఫ్.ఎల్.సి, ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని, వంద శాతం ప్రతి ఓటరుకు ఓటర్ సమాచార స్లిప్పులు పంపిణీ చేయాలని, పోలింగ్ సిబ్బందికి అవసరమైన మౌళిక వసతులు కల్పించాలని, డబ్బు, మద్యం పంపిణీ జరగకుండా పక్కా నిఘా ఏర్పాటు చేయాలని అన్నారు. సి విజల్ యాప్ ను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకుని వెళ్ళాలని చెప్పారు.

65 శాతం పంపిణీ

వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న వరంగల్ పార్లమెంటు రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు 65 శాతం ఓటర్ సమాచార స్లిప్పులు పంపిణీ చేశామని, మిగిలిన ఓటర్లకు సైతం పంపిణీ చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకున్నామని అన్నారు.

ఎన్నికల ప్రవర్తన నియమావళి పకడ్బందీగా అమలు చేస్తున్నామని, ఎన్నికలలో డబ్బు, మద్యం ప్రభావం లేకుండా అప్రమత్తంగా ఉంటూ తనిఖీలు చేపట్టామని అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద కనీస మౌలిక సదుపాయాలతో పాటు వేసవి దృష్ట్యా నీడ, తాగునీరు, మెడికల్ కిట్లు, ఓ ఆర్ ఎస్ కల్పిస్తున్నట్లు తెలిపారు. అదనంగా ఈసీఐ నుంచి స్వీకరించిన వెయ్యి బ్యాలెట్ యూనిట్ల కు ఎఫ్ ఎల్ సి నిర్వహిస్తున్నామని, పూర్తి కాగానే రాండమైజేషన్ ద్వారా అసంబ్లీ సెగ్మెంట్లకు కేటాయిస్తామని అన్నారు.

సి విజల్, 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని, జిల్లాలోపారదర్శకంగా ఎన్నికలను నిర్వహించేందుకు సన్నద్ధంగా ఉన్నామని ఆయన తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న వరంగల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు బండారి స్వాగత్ రణ్వీర్ చంద్ మాట్లాడుతూ వరంగల్ పార్లమెంటు పరిధిలో పోలింగ్ కేంద్రాలను పరిశీలించడం జరిగిందని, పోలింగ్ కేంద్రాలలో అవసరమైన వసతుల కల్పన పూర్తయిందని, అన్ని ఏర్పాట్లు సంతృప్తికరంగా ఉన్నాయన్నారు.

కట్టుదిట్టమైన భద్రత

వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన భద్రత వ్యవస్థ ఏర్పాటు చేశామని, ఈవీఎం యంత్రాల తరలింపు, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాల వద్ద అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఎన్నికలలో డబ్బు, మద్యం ప్రభావం ఉండకుండా నిరంతర తనిఖీలు నిర్వహిస్తున్నామని, అక్రమ డబ్బు, మద్యం పంపిణీ కాకుండా గట్టి వ్యవస్థ ఏర్పాటు చేశామని తెలిపారు. పోలీస్ పరిశీలకులు నవీన్ సైని మాట్లాడుతూ ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా పర్యవేక్షిస్తున్నామని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి అదనంగా బలగాలను ఏర్పాటు చేసి పోలింగ్ సులువుగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని, ఎస్ ఎస్ టి బృందాలు నిత్యం చురుకుగా పనిచేస్తున్నాయని, డబ్బు మద్యం రవాణాను అరికట్టే తీరు సంతృప్తిగా ఉందన్నారు. ఈ వీడియో సమావేశంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రెజ్లింగ్ శిక్షకుడు ఇటికాల దేవేందర్

రెజ్లింగ్ సమ్మర్ క్యాంపును

సద్వినియోగం చేసుకోవాలి

అక్షర దర్బార్, దుగ్గొండి : రెజ్లింగ్ సమ్మర్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని రెజ్లింగ్ శిక్షకుడు ఇటికాల దేవేందర్ కోరారు. గురువారం ఆయన మాట్లాడుతూ.. దుగ్గొండి మండలంలోని శ్రీ ఆదర్శవాణి పాఠశాలలో ఈనెల 2 నుంచి 30 వరకు నిర్వహించనున్న సమ్మర్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాలకు 7673986515లో సంప్రదించాలని కోరారు.

గుడుంబా స్థావరాలపై

ఎక్సైజ్ శాఖ దాడులు

అక్షర దర్బార్ మల్హర్ : భూపాలపల్లి జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్, కాటారం ఎక్సైజ్ సిబ్బంది డీటీఎఫ్ ఆధ్వర్యంలో మండలంలోని ఆన్‌సాన్‌పల్లి, నాచారం గ్రామాల్లో గురువారం గుడుంబా స్థావరాలపై విస్తృతంగా దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో నలుగురు గుడుంబా నిర్వాహకులపై కేసులు నమోదు చేసి ఒకరిని అదుపులోకి తీసుకున్నారు. అలాగే 40 లీటర్ల నాటుసారాయి, 1950 లీటర్ల బెల్లం, చక్కెర పానకాన్ని ధ్వంసం చేసినట్లుగా తెలిపారు. దాడుల్లో ఎక్సైజ్ అధికారులు వి.శ్రీనివాస్, రాజ సమ్మయ్య, బి.కిష్టయ్య, టి.నరేందర్ సిబ్బంది పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న ఏసీపీ కిషోర్ కుమార్

పోలింగ్ కేంద్రాల్లో

ఏసీపీ తనిఖీ

అక్షర దర్బార్, పరకాల : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో నడికూడ మండలంలోని సమస్యాత్మక గ్రామాలు వరికోల్, పులిగిల్ల, నడికూడ గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను పరకాల ఏసీపీ కిషోర్ కుమార్ గురువారం తనిఖీ చేశారు. రాబోయే ఎన్నికల్లో ఎటువంటి ఇబ్బంది లేకుండా కావాల్సిన చర్యలను చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో సీఐ రవిరాజ్, ఎస్సై రమేష్, పంచాయతీ కార్యదర్శి సందీప్, బీఎల్వోలు అనిత, సంపూర్ణ, కళావతి, పీసీ దేవేందర్, కారోబార్ తిరుపతి పాల్గొన్నారు.

బల్దియా బ్రాండ్ అంబాసిడర్లు మెప్మా సిబ్బంది

- హనుమకొండ అదనపు కలెక్టర్ రాధిక గుప్తా
- స్వీప్-2024 కార్యక్రమంలో భాగంగా మెహందీ పోటీలు
- మహిళలకు ప్రశంసా పత్రాల ప్రధానం

అక్షర దర్బార్, వరంగల్: బల్దియా బ్రాండ్ అంబాసిడర్లు మెప్మా సిబ్బంది అని హనుమకొండ అదనపు కలెక్టర్ రాధిక గుప్తా అభిప్రాయ పడ్డారు. లోక్ సభ ఎన్నికల నేపధ్యంలో వరంగల్ లోక్ సభ నియోజక వర్గ పరిధిలోని వరంగల్ తూర్పు నియోజక వర్గానికి సంబందించి స్వీప్–2024 (సిస్టమాటి క్ ఓటర్ ఎడ్యుకేషన్, ఎలక్టోరల్ పార్టిసిపేషన్) అవగాహన కార్యక్రమంలో భాగంగా గురువారం వరంగల్ లోని బల్దియా ప్రధాన కార్యాలయం కౌన్సిల్ హాల్లో మెప్మా విభాగానికి చెందిన (రిసోర్స్ పర్సన్) ఆర్ పిలు, ఎస్ హెచ్ జీలకు ఓటరు అవగాహన కోసం ఏర్పాటు చేసిన మెహందీ పోటీల బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి హన్మకొండ అదనపు కమిషనర్ కలెక్టర్ ముఖ్య అతిథి గా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా

ఓటరు ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు

అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వపరంగా ప్రవేశపెట్టే వివిధ సంక్షేమ పథకాలను క్షేత్ర స్థాయిలోకి తీసుకెళ్లడంలో మెప్మాకు చెందిన ఆర్ పిలు స్వయం సహాయక మహిళ బృంద సభ్యులు ఎల్లప్పుడూ ముందు వరుసలో ఉంటారని, వారు బ్రాండ్ అంబాసిడర్ లని అన్నారు. స్వీప్ కార్యక్రమంలో భాగంగా వినూత్నంగా మెహంది పోటీల ద్వారా ఓటర్లలో చైతన్యం కల్పించడం అద్భుతం అని, ఇలాంటి కార్యక్రమాలకు తోడు పిల్లలకు ఆటల పోటీలు ఏర్పాటు చేయడం ద్వారా వారి తల్లిదండ్రులను ఇందులో భాగస్వాములను చేసి ఓటరు చైతన్యం కల్పించవచ్చునని పేర్కొన్నారు. ఎన్నికలకు ఇంకా 11 రోజులే మిగిలి ఉన్నందున ఇదే పంతాను కొనసాగించి పోలింగ్ శాతం పెంచడానికి కృషి చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు.

- మెహందీ పోటీలు

ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన మెహందీ పోటీల్లో 93 మంది పాల్గొనగా అందరికీ అతిథుల చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందజేసినట్లు అధికారులు తెలిపారు. ఓటరు ప్రతిజ్ఞ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది, ఆర్పీలు, స్వయం సహాయక మహిళ బృందాల సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా స్వీప్ నోడల్ అధికారి భాగ్యలక్ష్మి, బల్దియా అదనపు కమిషనర్ అనిసూర్ రషీద్, సెక్రటరీ విజయలక్ష్మి, సిడిపిఓ విశ్వజ, టిపిఆర్ ఓ రాజేష్ కుమార్ గౌడ్, టిఎంసి రమేష్, సిఓలు తదితరులు పాల్గొన్నారు

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

ఎన్నికల ప్రచారానికి అగ్ర నేతలు..

- 5, 9న కాంగ్రెస్ సభల్లో పాల్గొననున్న రాహుల్ గాంధీ
- 6 7న ప్రచార సభలకు హాజరుకానున్న ప్రియాంకా గాంధీ
- 8, 10న ప్రధాని మోడీ రాక
- మడికొండలో మోడీ సభ నిర్వహణకు సన్నాహాలు
- నేడు రామగుండంలో కేసీఆర్ రోడ్ షో

అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి: పార్లమెంటు సార్వత్రిక ఎన్నికల పోలింగ్ సమీపిస్తుండడంతో రాష్ట్రంలో ప్రధాన రాజకీయ పార్టీలు తమ ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. ఈ నేపథ్యంలో ఆయా పార్టీ అగ్ర నేతలు, స్టార్ క్యాంపెయినర్లు రంగంలోకి దిగుతున్నారు. రాష్ట్రంలో మెజారిటీ పార్లమెంటు స్థానాలను కైవసం చేసుకోవడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. ఈ క్రమంలో తమ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరడానికి ప్రచార బాట పట్టారు. తాజాగా కాంగ్రెస్, బీజేపీ అగ్రనేతల తెలంగాణ పర్యటన ఖరారైంది. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఈనెల 5న తెలంగాణకు రానున్నారు. ఆ రోజు ఆదిలాబాద్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని నిర్మల్, మహబూబ్ నగర్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని గద్వాల్ లో జరిగే ఎన్నికల ప్రచార సభల్లో రాహుల్ గాంధీ పాల్గొననున్నారు. ఆ తర్వాత రాహుల్ గాంధీ 9న కూడా తిరిగి రాష్ట్రానికి రానున్నారు. 9న కరీంనగర్, చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని సరూర్ నగర్ లో కాంగ్రెస్ పార్టీ నిర్వహించే ఎన్నికల ప్రచార సభల్లో ఆయన పాల్గొంటారు. ఆ పార్టీ అగ్రనేత ప్రియాంక గాంధీ రెండు రోజుల పర్యటన కోసం ఈనెల 6న తెలంగాణకు రానున్నారు. ఆమె 6న ఎల్లారెడ్డి, తాండూర్, సికింద్రాబాద్ లో జరిగే ఎన్నికల ప్రచార సభల్లో పాల్గొంటారు. 7న ప్రియాంక గాంధీ నర్సాపూర్, కూకట్ పల్లిలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ప్రచారం నిర్వహిస్తారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కూడా తెలంగాణకు రెండుసార్లు రానున్నారు. ఈనెల 8న కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని వేములవాడలో బీజేపీ నిర్వహించే బహిరంగ సభలో మోడీ పాల్గొంటారు. అదేరోజు వరంగల్ నగరంలో మడికొండ వద్ద జరిగే బీజేపీ బహిరంగ సభకు మోడీ హాజరుకానున్నారు. వరంగల్ పార్లమెంట్ స్థానం నుంచి తమ పార్టీ అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిచిన ఆరూరి రమేష్ ను గెలిపించాలని ఈ సభ ద్వారా ఆయన ప్రజలను కోరనున్నారు. తర్వాత ఈ నెల 10న మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం, హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో బీజేపీ నిర్వహించే బహిరంగ సభల్లో ప్రధానమంత్రి మోడీ పాల్గొననున్నారు. తమ పార్టీ అభ్యర్థులను గెలుపు కోసం ఆయన ప్రచారం నిర్వహిస్తారు. టీఆర్ఎస్ అధినేత చంద్రశేఖర రావు ఎన్నికల ప్రచారం శుక్రవారం రాత్రి 8 గంటల తర్వాత తిరిగి మొదలుకానుంది. ఎన్నికల కమిషన్ ఆయన ఎన్నికల ప్రచారంపై ఎన్నికల కమిషన్ 48 గంటలు విధించిన విషయం తెలిసిందే. శుక్రవారం రాత్రి 8 గంటల తర్వాత రామగుండంలో జరిగే రోడ్ షోలో కేసీఆర్ పాల్గొంటారు.

బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు హైకోర్టు నోటీసులు

అక్షర దర్బార్, హైదరాబాద్: బీఆర్ఎస్ ఇద్దరు ఎమ్మెల్యేకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. ఎన్నికల అఫిడవిట్‌లో తప్పుడు సమాచారం పొందుపర్చారని మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డిపై కాంగ్రెస్ నేత వజ్రేశ్, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిపై కొమ్మూరి ప్రతాప్ రెడ్డి వేసిన పిటిషన్‌పై హైకోర్టు నోటీసులు జారీ చేసింది.

మాట్లాడుతున్న కాంగ్రెస్ కార్పొరేటర్లు

కవితకు మళ్లీ నిరాశే..

అక్షర దర్బార్, ఢిల్లీ: ఢిల్లీ లిక్కర్ స్కామ్ సీబీఐ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత బెయిల్ పిటిషన్‌పై తీర్పు వాయిదా పడింది. ఈ నెల 6కు స్పెషల్ కోర్టు జడ్జి కావేరి బవేజా వాయిదా వేశారు. అయితే కవిత బెయిల్ పిటిషన్‌పై ఏప్రిల్ 22న కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా.. రౌస్ అవెన్యూ కోర్టు గురువారానికి తీర్పును రిజర్వ్ చేసిన విషయం తెలిసిందే. తాజాగా -6వ తేదీకి వాయిదా వేసింది. ఇక, ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఈడీ మార్చి 15న కవితను అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆమె 14 రోజుల జ్యూడిషియల్ కస్టడీలో భాగంగా తీహార్ జైలులో ఉన్నారు.

కాంగ్రెస్ కు ఫార్వర్డ్ బ్లాక్ మద్దతు

అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి : ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ అభ్యర్థి బరిలో లేని నియోజకవర్గాల్లో ఇండియా కూటమి అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నిర్ణయించింది. ఈ మేరకు వరంగల్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యను గురువారం కలిసి మద్దతు ప్రకటించారు. పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హకీమ్ నవీద్, రోహిత్ , ప్రవీణ్, పూర్ణ, సయ్యద్ మొహిన్, ఖాజా మియా, యూసఫ్, ప్రవీణ్ తదితరులు కావ్యను కలిసిన వారిలో ఉన్నారు.

5న 5కే రన్

అక్షర దర్బార్, వరంగల్ : ఓటరు చైతన్యంపై ఈనెల 5న 5కే రన్ నిర్వహిస్తున్నట్లు ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. గురువారం పోస్టరును కలెక్టర్ ప్రావీణ్య, అదనపు కలెక్టర్ రాధిక గుప్తా, స్వీప్ నోడల్ అధికారి భాగ్యలక్ష్మి, యువజన, క్రీడల అధికారి అశోక్ కుమార్, కలెక్టరేట్ పర్యవేక్షకులు చంద్రశేఖర్ ఆవిష్కరించారు. 5కే రన్ ఈ నెల 5న ఉదయం 6 గంటలకు జేఎన్ నుంచి హనుమకొండ కలెక్టరేట్ వరకు ఉంటుందని అన్నారు.

కార్పొరేటర్లను బానిసలుగా చూశారు

మాజీ ఎమ్మెల్యే నరేందర్ పై కాంగ్రెస్ కార్పొరేటర్ల ధ్వజం

అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి : మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ పై కాంగ్రెస్ కార్పొరేటర్లు ధ్వజమెత్తారు. కార్పొరేటర్లను బానిసలుగా చూశాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. వరంగల్ తూర్పు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో కార్పొరేటర్లు గుండేటి నరేందర్, పోశాల పద్మ, సుధాకర్, కావటి కవిత, బస్వరాజు కుమార్, చింతాకుల అనిల్, సురేష్ జోషి, నేతలు శిరీష్, దామోదర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గుండేటి నరేందర్ మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే తనకు పడని వ్యక్తులపై అక్రమ కేసుల పెట్టించాడని ఆరోపించారు. ఉద్యమకారుడైన గద్దం యుగంధర్ పై అక్రమ కేసులు పెట్టించిన ఘనత నన్నపునేనిదేనని పేర్కొన్నారు. భూములు కబ్జా చేశాడని ఆరోపించారు. మాజీ కార్పొరేటర్ కత్తెరశాల వేణుపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు పెట్టించింది నరేందరేనని ఆరోపించారు. మాజీ కార్పొరేటర్ దామోదర్ బంధువులతో కేసులు పెట్టించి టాస్క్ ఫోర్స్ వాళ్లతో బట్టలు విప్పించి కొట్టించిన ఘనత మాజీ ఎమ్మెల్యేకే దక్కుతుందన్నారు. కార్పొరేటర్లకు డబ్బులు ఇవ్వాల్సి ఉందని, ఇవ్వకుంటే కేసు పెట్టి చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొండా మురళి దంపతుల గురించి మాట్లాడే నైతిక హక్కు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ కు లేదన్నారు. డబ్బులకే అధిక ప్రాధాన్యం ఇచ్చే వ్యక్తని ఆగ్రహం వ్యక్తం చేశారు. డబ్బులిస్తేనే పార్టీలోకి తీసుకున్నాడని విమర్శించారు. కొప్పుల క్రాంతి, చిప్ప వెంకటేశ్వర్లు, రాజనాల శ్రీహరి, మసూద్, రామ్ కి యాదవ్ వంటి వాళ్లకు డబ్బులు ఇచ్చి బీఆర్ఎస్ పార్టీలోకి తీసుకున్నాడని ఆరోపించారు. హుజూరాబాద్ ఉప ఎన్నికలో పార్టీ రూ.మూడు కోట్లు ఇస్తే ఖర్చు పెట్టింది రూ.80 లక్షలు మాత్రమేనని ఆరోపించారు.

మలుపులు తిరుగుతున్న మార్ఫింగ్ వీడియో కేసు

నలుగురుని అరెస్టు చేసిన హైదరాబాద్ పోలీసులు

అక్షర దర్బార్, హైదరాబాద్ : కేంద్ర హోంమంత్రి అమిత్ షా మార్ఫింగ్ వీడియోకు సంబంధించిన కేసు కీలక మలుపులు తిరుగుతున్నది. ఒకవైపు ఢిల్లీ పోలీసులు ఇప్పటికే కొంత మందికి నోటీసులు జారీ చేయగా, మరికొంత మందికి నోటీసులు ఇవ్వడానికి గురువారం గాంధీభవన్ కు చేరుకున్నారు. ఇదే విషయంపై బీజేపీ నేత ప్రేమేందర్ రెడ్డి హైదరాబాద్ లో పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో హైదరాబాద్ పోలీసులు నలుగురిని అరెస్టు చేశారు. వీరికి బెయిల్ లభిస్తే ఢిల్లీ పోలీసులు అరెస్టు చేయడానికి సిద్ధంగా ఉన్నారు.

– గత నెల 23న తెలంగాణలో జరిగిన విజయ సంకల్ప సభకు అమిత్ షా హాజరయ్యారు. కేంద్రంలో మరోసారి బీజేపీ అధికారంలోకి వస్తే రాజ్యాంగ విరుద్ధమైన ముస్లిం రిజర్వేషన్లను రద్దు చేస్తామని పేర్కొన్నారు. ఆ హక్కులను తిరిగి ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు ఇచ్చేస్తామని వ్యాఖ్యానించారు. అయితే కొందరు ఆ మాటలను వక్రీకరించి ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల రిజర్వేషన్లను రద్దు చేస్తామని అమిత్ షా చెబుతున్నట్లు వీడియో ఎడిట్ చేశారని కేంద్ర హోంశాఖ, బీజేపీ ఢిల్లీ పోలీసులకు ఫిర్యాదు చేసింది. అమిత్ షా మాటలను వక్రీకరించి, ఫేక్ వీడియోలతో సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేశారనే అభియోగంతో సీఎం రేవంత్ రెడ్డితో పాటు మరో నలుగురు రాష్ట్ర కాంగ్రెస్ సోషల్ మీడియా విభాగం ప్రతినిధులు మన్నె సతీశ్, నవీన్, పీసీసీ కార్యదర్శి శివ కుమార్, అధికార ప్రతినిధి ఆస్మా తస్లీంలకు ఢిల్లీ పోలీసులు గత నెల 29న నోటీసులు ఇచ్చారు. ఈ నోటీసులను నేరుగా గాంధీభవన్ కు పంపించారు. ఈ నోటీసులు అందుకున్న నేతలు మే 1న విచారణకు హాజరు కాని పక్షంలో సీఆర్సీపీ 91/160 కింద క్రిమినల్ ప్రొసీడింగ్స్ ప్రకారం చర్యలు తీసుకుంటామని వివరించారు. ఢిల్లీ పోలీసులు ప్రత్యేక విభాగం వారు ఐటీ చట్టంతో పాటు ఐపీసీ 153, 153ఏ, 465, 469, 171జీ సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ ప్రకారం నోటీసులు ఇచ్చారు. దీనిపై ఘాటుగా స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి, నోటీసులకు భయపడేది లేదని స్పష్టం చేశారు. తాజాగా మరో నలుగురికి నోటీసులు ఇచ్చేందుకు ఢిల్లీ పోలీసులు గురువారం మరోసారి గాంధీ భవన్ వచ్చారు.

– ఇది ఇలా ఉండగా మార్ఫింగ్ వీడియో పై హైదరాబాద్ పోలీసులకు బీజేపీ నేత ప్రేమేందర్ రెడ్డి ఫిర్యాదు చేశారు. ఈ కేసులో పోలీసులు ముగ్గురిని అరెస్ట్ చేశారు. ఢిల్లీ పోలీసులు ఇప్పటికే నోటీసులు ఇచ్చి అరెస్టు చేయడానికి సిద్ధంగా ఉండగా, తాజాగా హైదరాబాద్ పోలీసులు నాన్ బెయిలబుల్ కేసు కింద అరెస్టు చేయడం రాష్ట్రంలో ప్రకంపనలు సృష్టిస్తోంది. కాంగ్రెస్ సోషల్ మీడియా ప్రతినిధి సతీష్, తస్లీంతో పాటు మరో ఇద్దరిని పోలీసులు అరెస్టు చేశారు. వీరికి బెయిల్ లభిస్తే ఢిల్లీ పోలీసులు అరెస్టు చేయడానికి సిద్ధంగా ఉన్నారు.